రాజకీయ పార్టీలకు ఎలక్షన్ కమిషన్ హెచ్చరిక | 1

నారద వర్తమాన సమాచారం

రాజకీయ పార్టీలకు ఎలక్షన్ కమిషన్ హెచ్చరిక

ఎన్నికల వేళ సర్వేలు, పథకాల లబ్ధి సాకులతో ఓటర్ల వివరాలు సేకరిస్తే రాజకీయ పార్టీలపై కఠిన చర్యలు తప్పవని ఎన్నికల సంఘం హెచ్చరించింది. ఫోన్ల ద్వారా ఓటర్ల పేర్లను నమోదు చేస్తున్న ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని సూచించింది. ఈ చర్యలపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించింది. ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లపై ప్రచురణకర్తలు, ప్రింటింగ్ వివరాలు లేకపోతే చర్యలు తీసుకోవాలంది.